క్లుప్తంగా

ముగిసిన వాలీబాల్ పోటీలు



గెలుపొందిన జట్టుకు కప్పు అందజేస్తున్న ప్రిన్సిపాల్ పాపిరెడ్డి

భువనగిరి: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఎస్‌జీఎఫ్ అండర్– 19 ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు బుధవారం ముగిసాయి. ప్రథమ స్థానంలో టీజీఎంఎస్ తుర్కపల్లి, ద్వితీయ స్థానంలో హైదరాబాద్ జూనియర్ కళాశాల బొమ్మలరామారం, తృతీయ స్థానంలో టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్‌జేసీ రాజపేట నిలిచాయి. విజేతలకు కప్‌తోపాటు, మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసాద్, పీడీలు రమేష్‌రెడ్డి, పాండురంగం, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఉన్నతస్థాయికి ఎదగాలి



మాట్లాడుతున్న డీఈఓ సత్యనారాయణ

రామన్నపేట : విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని డీఈఓ కె.సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని వెల్లంకి ఉన్నతపాఠశాలకు చెందిన 30మంది విద్యార్థులకు శ్రీ చావలి లక్ష్మీసుబ్రహ్మణ్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన నగదు పురస్కారాలను ప్రదానం చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం గ్రామంలోని ఆచార్య కూరెళ్ల గ్రంథాలయాన్ని సందర్శించారు. గ్రంథాలయ వ్యవస్థాపకుడు డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు టి.సురేందర్‌రెడ్డి, డీసీఈబీ చైర్మన్ పాండునాయక్, మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు సత్తిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్, పారిజాత, యాదగిరి, సీనారెడ్డి, హేమలత, నర్మద, ఉమామహేశ్వరి, స్వప్న, జ్యోతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హైదరాబాదులోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాద్రి మోహన్ బాబు, కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల, బస్ డిపో ఏర్పాటు చేయాలని వినతి

మోత్కూరు : మోత్కూరు పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాఖ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాయకులు నిలిగొండ మత్స్యగిరి, ఎర్రబెల్లి నాగేశ్వరరావు, సోమయ్య, రమేష్ తదితరులున్నారు.

జాగ్రత్తలు పాటించాలి

రామన్నపేట : పిల్లలకు వ్యాక్సిన్ వేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని చైల్డ్ హెల్త్ అండ్ ఇమ్యూనైజేషన్ జిల్లా అధికారి రామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని సిరిపురం, వెల్లంకి గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను ఆయన సందర్శించారు. మునిపంపుల పీహెచ్‌సీ ఆవరణలో ఏఎన్ఎం, ఆశావర్కర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో మండల వైద్యాధికారి సీహెచ్ అశ్వినికుమార్, సీహెచ్ఓ చంద్రకళ, హెచ్ఈఓ గోపాల్ పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సి.శ్రీకాంత్, కౌన్సిలర్లు ఎర్రవెల్లి మల్లమ్మ, లెంకల సుజాత, మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి యాదయ్య, వేణు, నోముల రమేష్, వీరస్వామి, యాదగిరి, నరేష్, చంద్రశేఖర్, నర్సయ్య, భిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి చెస్ పోటీలు



చెస్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

చౌటుప్పల్ రూరల్: మండలంలోని కోయ్యలగూడెం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్థాయి చెస్ పోటీలను నిర్వహించారు. భువనగిరి మండలం అనంతారం ఉన్నత పాఠశాల విద్యార్థి సూర్యప్రతాప్‌కోటి ప్రథమ బహుమతి, కె.రోహిత్ ద్వితీయ బహుమతి, బగాయత్ పాఠశాల విద్యార్థి వివేక్‌వర్దన్ తృతీయ బహుమతులు గెలిపొందారు. కార్యక్రమంలో ఎంఈఓగురువారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుర్గయ్య, నిర్మల, మాజీ సర్పంచ్ మాచర్ల కృష్ణ, బిక్కునాయక్, మట్టయ్య పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలి

వలిగొండ : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశంలు అన్నారు. మండల కేంద్రంలోని సాయినగర్ కాలనీలో బుధవారం సమగ్ర ఇంటింటి సర్వేను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేల్, మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, ఎంపీడీవో జితేందర్ రెడ్డి , మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలన

భువనగిరి రూరల్ : మండలంలోని వడాయిగూడెం గ్రామంలో ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను బుధవారం అదనపు కలెక్టర్ గంగాధర్ పరిశీలించారు. సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా సమాచారం సేకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జడ్పీ సీఈవో యన్ శోభారాణి, తహశీల్దార్ సంజీవ రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ దినకర్, ఏఈ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల వీణా బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : మున్సిపల్ కేంద్రంలో సమగ్ర ఇంటింటి సర్వే బుధవారం ప్రారంభమైంది. మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు సర్వేను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి

చౌటుప్పల్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో పర్యటించి సర్వేను పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ కమీషనర్ కోమటిరెడ్డి నర్సింహ్మారెడ్డి, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలవ్యాప్తంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం ప్రారంభమైంది. వంకమామిడి లో చేపట్టిన సర్వేలో ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ పాల్గొని సర్వే తీరును పరిశీలించా రు. మున్సిపాలిటీలో జరుగుతున్న సర్వేను మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ పర్యవేక్షించారు.



మోటకొండూర్: చాడలో సర్వేను పరిశీలిస్తున్న డీసీఓ శ్రీధర్

చౌటుప్పల్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం ప్రారంభమైంది. మండలంలోని కోయ్యలగూడెం, ఖైతాపురం, దేవలమ్మ నాగారం గ్రామాల్లో చేపట్టిన సర్వేలో మండల ప్రత్యేకాధికారి పి.రవీందర్, ఎంపీడీఓ యాకుబ్‌నాయక్, ఎంపీఓ ఉట్కూరి అంజిరెడ్డి, ఏఎస్ఓ పవన్‌కుమార్ పాల్గొన్నారు. మండలంలో 103మంది ఎన్యుమరేటర్లు,10మంది సూపర్‌వైజర్లు సర్వేలో పాల్గొంటున్నారని ఎంపీడీఓ యాకుబ్‌నాయక్ తెలిపారు.

ఆలేరురూరల్ : మున్సిపాలిటీతో పాటు మండలంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను బుధవారం ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్, మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్ కె.లక్ష్మి పరిశీలించారు. 8వ తేదీ వరకు ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇళ్లకు స్టిక్కర్లు వేయనున్నారని తెలిపారు. ఒక ఎన్యూమరేటర్‌కు 150 కుటుంబాల సర్వే బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

మోత్కూరు : సమగ్ర కుటుంబ సర్వే చేసేందుకు ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ కోరారు. బుధవారం మోత్కూరు మున్సిపల్ పరిధిలోని సాయినగర్ కాలనీలో చేపట్టి ఇంటింటి సర్వేను ఆయన పరిశీలించారు. ఆయన వెంట పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తప్పులు లేకుండా సర్వే వివరాలు సేకరించాలి

బొమ్మలరామారం : తప్పులు లేకుండా సర్వే వివరాలు సేకరించాలని మండల నోడల్ అధికారి జ్యోతి కుమార్ అన్నారు. మండలంలోని పెద్ద పర్వతాపూర్, రంగాపూర్, రామలింగంపల్లి గ్రామాల్లో బుధవారం జరిగిన సమగ్ర సర్వేను ముఖ్య ప్రణాళిక అధికారి శ్యాముల్‌తో కలసి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్ రెడ్డి, శిరిష, శ్రీహరి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి రూరల్ : కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గంగాధర్

అడ్డగూడూరు : సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మండల స్పెషల్ అధికారి కృష్ణ అన్నారు. బుధవారం మండలంలో జరుగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు , పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలవ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే బుధవారం ప్రారంభమైనది. ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, ఎంపీఓ రవూఫ్అలీ పలు గ్రామాల్లో పర్యటించి సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ఎన్యుమరేటర్లకు సూచనలు చేశారు.

సంస్థాన్ నారాయణపురం: మండల వ్యాప్తంగా బుధవారం ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైంది. ఎన్యుమటరేటర్లు గ్రామాల్లోని ఇంటింటికి సర్వేకు సంబంధించిన స్టిక్కర్లను అతికించారు.

మోటకొండూర్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం ప్రారంభమైంది. మండలంలోని చాడ గ్రామంలో జరుగుతున్న సర్వేను మండల ప్రత్యేక అధికారి, డీసీఓ ఎన్ శ్రీధర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్‌లు ఎంపీఓ చంద్రశేఖర్, ఆర్ రామారావు, మహేష్‌కుమార్, జయంత్, సోమయ్య, ఉమాశేఖర్, ఎన్యూమరేటర్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మూసీ సుందరీకరణ పేరుతో ఇళ్లు కూల్చొద్దు

- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

యాదగిరిగుట్ట: మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లు కూల్చొద్దని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మూసీ సుదంరీకరణకు రూ.లక్షా యాభై వేల కోట్లు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. మూసీ పునరుజ్జీవనానికి సంబంధించి డీపీఆర్ లేకుండానే టెండర్లు ఎలా పిలుస్తారని ప్రశ్నించారు. యాదాద్రికి వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి ఇక్కడి ప్రాంతానికి ఏం చేస్తారో స్పష్టత ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక యాదాద్రి అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు. పట్టణంలోని బ్రిడ్జిని తొలగిస్తామని స్థానిక ఎమ్మెల్యే ఇక్కడి ప్రజలకు హామీ ఇచ్చారని, కానీ ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం చేతగాక మూసీ ప్రక్షాళన, హైడ్రా అని ప్రజలను డైవర్ట్ చేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వట్టిపల్లి శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, కార్యదర్శి కాదూరి అచ్చయ్య, రచ్చ శ్రీను, అశోక్, రాజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, బందారపు మల్లేష్, శ్రీనివాస్, పలుగుల సురేష్, మందోజు నరేష్, వాల్మీకి అజయ్, బూడిద నవీన్, నరేష్, కర్రె శ్యామ్, గడ్డమీది శ్రీకాంత్, కర్రె లక్ష్మయ్య, వంగ శ్రీకాంత్, భోగ అజయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాసం వెంకటేశ్వర్లు

ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

చౌటుప్పల్ రూరల్: ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఎం నిరంతర పోరాటం చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. మండలంలోని నేలపట్ల గ్రామంలో బుధవారం ఆపార్టీ మండల మహా సభను నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్ట్‌లను పూర్తి చేయాలని అన్నారు. మహసభలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దొనూరి నర్సిరెడ్డి, ఎండీ.పాషా,బండారు నర్సింహ, బూర్గు కృష్ణారెడ్డి, నాయకులు రాగీరు కిష్టయ్య, గుండెబోయిన సబిత, తడక మోహన్, చీరిక సంజీవరెడ్డి, బొజ్జ బాలయ్య, బోయ యాదయ్య, చిరిక అలివేలు, బత్తుల శంకర్, పల్లె మధుకృష్ణ, శివకుమార్, సుర్జీత్, బద్దం అంజయ్య, కొండె శ్రీశైలం, ఆదిమూలం నందీశ్వర్, రాంరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ.జహంగీర్

నూతన కమిటీ ఎన్నిక

సీపీఎం 8వ మండల మహాసభలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. సీపీఎం మండల కార్యదర్శి గా తిరిగి గంగాదేవి సైదులు, కార్యదర్శివర్గ స భ్యులుగా బూర్గు కృష్ణారెడ్డి, రాగీరు కిష్టయ్య, చీరిక సంజీవరెడ్డి, బొజ్జ బాలయ్య, బోయ యాదయ్య, తడక మోహన్, చింతల సుదర్శన్, గుండెబోయిన సబిత ఎన్నికయ్యారు.



గంగాదేవి సైదులు

దళారులను నమ్మి పత్తి రైతులు మోసపోవద్దు



పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు అనిల్‌కుమార్ రెడ్డి , సామేల్

వలిగొండ : దళారులను నమ్మి పత్తి రైతులు మోసపోవద్దని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండలంలోని నెమిలకాల్వ సమీపంలోని వెంకటేశ్వర శ్రీ సాయి స్పిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన పత్తిని తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, మార్కెట్ కార్యదర్శి వెంకట్ లక్ష్మీ, రైతులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

మోత్కూరు : మండలంలోని అనాజీపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రానికి తీసుక వచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, రాచకొండ బాలరాజు గౌడ్, మెంట నగేష్, జినుకల కనకయ్య పాల్గొన్నారు.

రామన్నపేట వరకు సీఎం పాదయాత్రను కొనసాగించాలి

రామన్నపేట : మూసీ పునరుజ్జీవంలో భాగంగా వలిగొండ మండలం సంగెం గ్రామం వరకు సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన పాదయాత్రను రామన్నపేట వరకు కొనసాగించి మండలంలో ఏర్పాటు చేయనున్న సిమెంట్ పరిశ్రమపై ప్రజల గోడును వినాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. బుధవారం రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామన్నపేటలో ఏర్పాటు చేయతలపెట్టిన అంబుజా సిమెంట్ పరిశ్రమను రద్దు చేసి మండల ప్రజలకు సీఎం తన బర్త్‌డే కానుకగా ఇవ్వాలన్నారు. రామన్నపేటకు సీఎం రాకపోతే ప్రజలే సంగెం వరకు పాదయాత్ర వస్తారని హెచ్చరించారు. సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుపై కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు నోరు మెదపక పోవడం దారుణమన్నారు. అధికార కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఉద్యమాలు చేయవలసిన అవసరం లేదని తమ నాయకులపై వత్తిడిచేసి పరిశ్రమ ఏర్పాటును ఆపితే సరిపోతుందని హితవు పలికారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై సీఎంను నిలదీయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆయనవెంట మాజీఎంపీపీ నీల దయాకర్ , పోచబోయిన మల్లేశం, బందెల రాములు, బొక్క మాధవరెడ్డి, వేమవరపు సుధీర్ బాబు, సాల్వేరు అశోక్, శ్రీనివాస్, ఉమారమేష్, కన్నెబోయిన బలరాం, ఎస్‌కే చాంద్ ఉన్నారు.



మాట్లాడుతున్న చిరుమర్తి లింగయ్య

బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలి



చౌటుప్పల్ : సభ్యత్వ నమోదులో పాల్గొన్న బీజేపీ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : గ్రామస్థాయిలో బీజేపీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేపీ మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు బులెట్ మాధురి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, గంజి బస్వలింగం, పట్టణ కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్, మాధవి, చిత్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

చౌటుప్పల్ : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గందమళ్ల ఆనంద్‌గౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని పలు కాలనీలలో బుధవారం నిర్వహించిన ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఓబీసీమోర్చా రాష్ట్ర కోశాధికారి రమేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, కై రంకొండ అశోక్, ఊడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం, ఉప్పు ఆంజనేయులు, కానుగు వెంకటేశం, కాయితి ముత్యాలు, పాల్గొన్నారు.

రామన్నపేట : హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీమోర్చా రాష్ట్రప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, ఆకారపు రమేష్, పార్టీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, శివక్రిష్ణ, నరేష్, అక్కెనపల్లి సైదులు, సత్యనారాయణ, మల్లికార్జున్, కైరంకొండ సంతోష్, బొడిగె సురేష్, వినోద్, ఉపేంద్రాచారి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : రైతుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి అన్నారు. బుధవారం మండలంలోని శారాజీపేట గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్, తేరాల శంకర్, కిషన్, కంతి రవి, అమరేందర్, సారయ్య, కృష్ణమూర్తి, పరుశరాములు, శివ పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

రామన్నపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. బుధవారం మండలంలోని పల్లివాడలో జరిగిన పార్టీ మహా సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు నిరంతరం పోరాడాలన్నారు. గ్రామశాఖ నూతన కార్యదర్శిగా పావిరాల మత్స్యగిరి, సహాయ కార్యదర్శిగా గట్టు ఉపేందర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, కల్లూరి నాగేష్, లక్ష్మన్, బైకాని నర్సింహ, దండిగ నర్సింహ, రమేష్, కల్లూరి నర్సింహ, గట్టు నర్సింహ, మునేష్, బైకాని స్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి రూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చందుపట్ల సింగిల్ విండో చైర్మన్ మందడి లక్ష్మీనరసింహ రెడ్డి అన్నారు. చందుపట్ల సింగిల్ విండో ఆధ్వర్యంలో చందుపట్ల, బండసోమారం, ఎర్రబెల్లి, గౌస్ నగర్, వీరవెల్లి, చీమలకొండూరు గ్రామాల్లో ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సుబ్బురు మహేందర్, గంధమల్ల వెంకటేశ్వర్లు, పెద్దింటి మల్లారెడ్డి, శ్రీమతి నల్ల లక్ష్మి శంకరయ్య, సిబ్బంది సీఈఓ దంతూరి నర్సింహ, నల్లమాసు రాములు, గుర్రం నాగరాజు, గాజరాజు సత్తయ్య, సంఘం కేంద్రాల ఇన్‌చార్జ్‌లు నవీన్ కుమార్ రెడ్డి, సయ్యద్ హనీఫ్, నర్సింహ, సంజీవ, నాగార్జున పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

రామన్నపేట : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సిర్నెముల గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభి ంచారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు గంగుల వెంకటరాజిరెడ్డి, ముత్యాల సుజాతరవి, గుత్తా నర్సిరెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, ఎండీ అక్రం, ఆవుల సత్యనారాయణ, సత్యప్రకాష్, రాంరెడ్డి, నోముల ప్రవీన్, సుర్వి సతీష్, గణేష్, నోముల చిరంజీవి, చల్ల శ్రీను, సుర్వి మత్స్యగిరి పాల్గొన్నారు.



రామన్నపేట : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ భిక్షంరెడ్డి

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏడీఏ పద్మావతి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరించిన నిబంధనలకు లోబడి రైతులు పండించిన సన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్లు మోతె మైసయ్య, ఏ.ఓ శ్రీనివాస్, శ్రీనివాస్, ఏపీఎం మీనా, ఏఈఓ శివకుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ ఆరె మల్లేషం, సరస్వతి, కళ్యాణి, లక్ష్మి పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏడీఏ పద్మావతి

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని సైదాపురం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్యరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్, దుంబాల వెంకట్‌రెడ్డి, శిఖ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం ఎవరి తరం కాదు

యాదగిరిగుట్ట: మాజీ సీఎం కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం ఎవరి తరం కాదని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి చేసిన పాపాలను ప్రక్షాళన చేసుకునేందుకే యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకునేందుకు వస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపివేస్తామని చెబుతూనే.. కేసీఆర్ పునర్నిర్మించిన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో పూజలు చేసేందుకు వస్తున్నారన్నారు. టెంపుల్ సిటీలో ఉన్న 1200 ఎకరాల భూమిపై సీఎం రేవంత్‌రెడ్డి కన్ను పడిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ అనురాధ, మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, బాబురావుగౌడ్, మహేష్ ఉన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి

జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

భువనగిరి: ప్రజలకు వైద్యసేవలు అందించడంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఇన్‌చార్జ్ డీఎంహెచ్ఓ డాక్టర్ మనోహర్ అన్నారు. బుధవారం భువనగిరి పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.అనంతరం డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శిల్పిని, సిబ్బంది డీఎంహెచ్‌ఓను సన్మానించారు.

విద్యాశాఖలో ఖాళీలు భర్తీ చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

మోత్కూరు : విద్యాశాఖలో ఖాళీగా ఉన్న డీఈఓ, డిప్యూటీ డీఈఓ, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్–ఖమ్మం–నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా బుధవారం మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పా ఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వ్యవస్థను తమ యూనియన్ స్వాగతిస్తుందని.. త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చెర్ల యాదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.వెంకటాచారి, జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్, దడిపల్లి వెంకన్న, దర్శనం వెంకన్న, అన్నవరం సత్తయ్య, శ్రీనివాస్, సోమయ్య పాల్గొన్నారు.

వ్యవసాయరంగానికి పెద్ద పీట



పీఏసీఎస్ కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం): వ్యవసాయరంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పీఏసీఎస్ కార్యాలయ భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి,జిల్లా కోఆపరేటివ్ అధికారి శ్రీధర్,పేలపూడి వెంకటేశ్వర్లు, నిరంజన్‌రెడ్డి, భిక్షం, అమరేందర్‌రెడ్డి, జహంగీర్, సీఈఓ యాస కిరణ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని శివాలయం రోడ్డు, తాతానగర్, శిల్ప హోటల్ వెనుక వైపు భాగంలో గురువారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పట్టణ విద్యుత్ ఏఈ సాయికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీ, 11 కేవ, ఎల్టీ లైన్స్ టవర్స్‌కు లైన్ మార్పు చేస్తున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

దుప్పట్లు పంపిణీ

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామంలోని వికలాంగులు, పేద వృద్ధులకు బెస్ట్ సేవా సొసైటీ వ్యవస్థాపకుడు బుక్కా ఈశ్వరయ్య బుధవారం బచ్చు విక్రం, సుస్మితల సహకారంతో దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థచైర్మన్ కర్నాటి వెంకటేశ్వర్లు, సైదులు, ఉమాశంకర్, పిట్ట రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కన్నెబోయిన మంగమ్మ, రమాదేవి, సత్యనారాయణ పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరం

గుండాల : మండలంలోని తుర్కలశాపురం

సంక్షిప్త సమాచారం

గ్రామంలో బుధవారం పశు సంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపశు వైద్యాధికారి యాకూబ్, గోపాల మిత్ర సూపర్‌వైజర్ భానుచందర్, మదర్ డెయిరీ సూపర్‌వైజర్ జక్కుల శ్రీను, చైర్మన్ షీల రమేష్, నరేష్, దశరథ గుప్తా, గోవింద్, కృష్ణ, శేఖర్, శ్రీను, నరేష్, సోమశేఖర్, వీపీ ప్రవీణ్, అనిల్, మల్లేష్, నారాయణ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

సంస్థాన్ నారాయణపురం: మత్తు పదార్థాలకు యువత బానిస కావొద్దని ఎస్ఐ జగన్ అన్నారు. మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం డ్రగ్స్ నిర్మూలనపై ర్యాలీ నిర్వహించారు.

పాత పెన్షన్ సాధనే ధ్యేయం

భువనగిరి : పాత పెన్షన్ సాధనే ధ్యేయమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సీపీఎస్ అభ్యర్థి డాక్టర్ కోలిపాక వెంకటస్వామి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల, గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

అభివృద్ధిపై సీఎం స్పష్టమైన హామీ ఇవ్వకుంటే పర్యటనను అడ్డుకుంటాం

యాదగిరిగుట్ట: యాదాద్రి అభివృద్ధిపై స్పష్టమైన హామీ ఇవ్వకుంటే సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి అన్నారు. యాదగిరిగుట్టలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, తోటకూరి అనురాధ, గునగంటి బాబురావు, బీర్ల మహేష్ పాల్గొన్నారు.

గుంతలు పూడ్చాలి

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామ మెయిన్ రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం నిరసన ప్రదర్శన చేశారు. గుంతల్లో పార్టీ జెండాలు పాతి తమ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, యాదయ్య, కనకయ్య, నాగరాజు, సాయిలు, రవి, రమేష్, భద్రమ్మ, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.